# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


లోపలి పేజీలో



కన్నుల పండుగగా ధనమ్మతల్లుల తీర్థ మహోత్సవం..!


అనంతపురము | సంపుటి:02 | సంచిక:214 | శుక్రవారం | ఏప్రిల్ 18, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

**-ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం**

**-తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ**

**-ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. ఏపీ షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్‌ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు.ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఏబీసీ కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా ఈ వర్గీకరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయనున్నారు.

జిల్లా యూనిట్‌గా వర్గీకరణ : ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్ నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.

ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం : ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణ చేసి సీఎస్ విజయానంద్‌కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్‌ను జరిపారు. ఈ నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

మిగతా 2లో

# జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ కొరడా .. రూ.793కోట్ల దాల్మియా ఆస్తులు అటాచ్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ మరోసారి కొరడా ఝుళిపించింది. దాల్మియా సిమెంట్స్‌కు చెందిన రూ.793 కోట్ల విలువైన భూమిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ED) అటాచ్ చేసింది. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం మార్చి 31న తాత్కాలిక జప్తు ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి లీజుల దాల్మియాకు అక్రమంగా కట్టబెట్టారని అభియోగం. దాల్మియా నుంచి జగన్ సుమారు 150 కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్నారన్న సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు విచారణ చేస్తోంది.అటాచ్‌మెంట్ ఉత్తర్వులు ఈ నెల 15న రాత్రి దాల్మియా సిమెంట్స్‌కు అందాయి. కొనుగోలు చేసినప్పుడు ఆ భూమి విలువ రూ.377 కోట్లుగా దాల్మియా సిమెంట్స్ పేర్కొంది. కడప జిల్లా మైలవరం మండలంలోని తలమంచిపట్నం, నవాబ్ పేటలో 407 హెక్టార్లలో సున్నపురాయి గనుల లీజుల కేటాయింపులో అక్రమాలు జరిగాయని సీబీఐ, ఈడీ అభియోగం. జగన్ ప్రోద్భలంతో నిబంధనలకు విరుద్ధంగా దాల్మియా సిమెంట్స్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కట్టబెట్టినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. ప్రతిఫలంగా జగన్‌కు దాల్మియా నుంచి రూ.150 కోట్ల ముడుపులు అందినట్లు సీబీఐ ఆరోపణ.2013లో సీబీఐ ఛార్జిషీట్: రఘురాం సిమెంట్స్‌లో



షేర్ల రూపంలో రూ.95 కోట్లు హవాలా మార్గంలో మరో రూ.55 కోట్లు దాల్మియా ఇచ్చినట్లు సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. మరో రూ.85 కోట్లు హవాలా మార్గంలో చేర్చాలని భావించినప్పటికీ సీబీఐ కేసు నమోదు కావడంతో నిలిచిపోయినట్లు తెలపింది. జగన్, విజయసాయిరెడ్డి, పునీత్ దాల్మియా, సబితా ఇంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్ తదితరులపై 2013లో సీబీఐ ఛార్జిషీట్ వేసింది. దీని ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది.స్టే ఉత్తర్వులు ఉన్నందున చాలా కాలం ఈడీ కేసు విచారణ ముందుకు సాగలేదు. తాజాగా ఈడీ ఆస్తులు అటాచ్ చేసింది.

జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ ఇప్పటి వరకు 9 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. భారతీ సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కేసుల్లో పలుమార్లు ఛార్జిషీట్లు వేసేందుకు ప్రయత్నించగా సాంకేతిక లోపాలు ఉండడంతో న్యాయస్థానం వెనక్కి పంపించింది. త్వరలో ఛార్జిషీట్లు దాఖలు చేసేందుకు ఈడీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలన్న షర్మిల

**అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల**

**ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ**

**హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న**



## అమరావతి పునః ప్రారంభోత్సవానికి ప్రధాని షెడ్యూల్ ఖరారు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ పర్యటిం చనున్నారు. ఆయన పర్యటన షెడ్యూ ల్ ఖరారయింది. మే 2వ తేదీ అమరావతికి మోదీ రానున్నారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు రాజధాని పనుల ను మోదీ ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వెనుక బహి రంగసభ వేదికను ఏర్పాటు చేయనున్నారు. ఈ వేదిక నుంచే అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మోదీ నిర్వహించనున్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమి టీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. భారీ గా ప్రజలు ఈ సమావేశానికి హాజరవ్వనున్నారు.

ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనామరో వైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఈడీతో రాహుల్ గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం: మంత్రి శ్రీధర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



మోడీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు ఫైరయ్యారు. ఈడీని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలన కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేసిన చార్జిషీట్ కు నిరసనగా గురువారం హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా నిర్వహించింది. ఇందులో పార్టీ నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపిస్తున్నారని.. విదేశీ లావాదేవీలు జరగనప్పుడు మనీలాండరింగ్ ప్రసక్తే లేదని అన్నారు. బిజెపి నిరంకుశ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నా మన్ంనారు. సంస్థకు రూ.90 కోట్లకు పైగా అప్పులున్నా.. ప్రజా గొంతుకగా ఉండాలని పత్రికను నడిపారని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈడీ ద్వారా సమన్లు పంపుతున్నారని.. రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని.. బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతోందిన ధ్వజమెత్తారు.



## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

**బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు**

**-మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం**

**-రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురు చూస్తున్నారని వెల్లడి**

**-రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలా మంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది.గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్నికయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో కేంద్రమంత్రి రామ్మోహన్ చోటు దక్కించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాలలో ఉత్తమ నాయక త్వం కనబరిచిన యువ నాయకులకు గుర్తింపుగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం జాబితా ప్రకటిం చింది. భారతదేశం నుంచి ఏడుగురిని ఎంపిక చేసింది. కాగా, యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్‌కు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇది దేశానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు అని, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన మంత్ర నారా లోకేశ్.. యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ ఎంపిక కావటం ఏపీ, భారత్‌కు గర్వకారణమని పేర్కొన్నారు.

మిగతా 2లో



## పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం - రెండో రోజూ కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

**-పోలవరం ప్రాజెక్టు పరిధిలో రెండో రోజూ మట్టి నాణ్యత పరీక్షలు**

**- దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాల్లో మట్టి నమూనాల సేకరణ**

## వైసిపి ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు: అనగాని



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

టిడిపి సవాల్ స్వీకరించేందుకు వైసిపి నేతలు భయపడ్డారని ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపణలు చేశారు. తిరుమల గోశాల విషయంలో వైసిపి అబద్ధాలు ప్రచారం చేస్తుందని మరోసారి స్పష్టమైందని అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ..టిటిడి విషయంలో వైసిపి చేస్తున్న కుట్రలు మరోసారి బట్టబయలు అయ్యాయని తెలియజేశారు. గోవుల పేరుతో భూమన కరుణాకర్ రెడ్డి చేసిన అసత్య ప్రచారాలు నిరూపించలేకపోయారని అనగాని విమర్శించారు. వాస్తవాలు చూపించేందుకు ఎప్పుడూ తాము సిద్ధమేనని చెప్పారు. వైసిపి ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతాం : హోంమంత్రి అనిత



ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని, ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని హోంమంత్రి అనిత వివరించారు. ఒక హోంమంత్రిగా ఉన్నప్పటికీ తన బిడ్డలకు కూడా ట్యూషన్‌కి వెళ్లిన సమయంలో లైవ్ లొకేషన్ పెట్టమని చెబుతున్నానని అనిత తెలిపారు. అలాంటి పరిస్థితులు సమాజంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు.వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ అలవాటు చేసుకోవాలన్నారు. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలన్నారు. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుందని, జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న ఆమె యువకులు ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడిన హోంమంత్రి అనిత రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదని తేల్చిచెప్పారు. తిరుపతిలోనూ ఎవరిని నిర్బంధించలేదన్నారు. గతంలో జగన్ ఏ కార్యక్రమానికి వచ్చినా ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టు చేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితులు ఎక్కడా లేవన్నారు.

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికారులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయసాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తానేది తెలియజేస్తానని చెప్పారు.మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన కేంద్ర మంత్రి రామ్మోహన్

మొదటిపేజీ తరువాయి

యంగ్ గ్లోబల్ లీడర్స్ జాబితాలో భారతీయులు వీరే..

రితేష్ అగర్వాల్ : ఈయన OYO హోటల్స్ అండ్ హోమ్స్ వ్యవస్థాపకుడు.

కింజరాపు రామ్మోహన్ నాయుడు : ఈయన భారత పౌర విమానయాన శాఖ మంత్రి.

మానసి సుబ్రమణ్యం : ఈమె పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియాలో చీఫ్ ఎడిటర్, వైస్ ప్రెసిడెంట్ హోదాలో పనిచేస్తున్నారు.

నటరాజన్ శంకర్ : బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌లో మేనేజింగ్ డైరెక్టర్, భాగస్వామిగా పనిచేస్తున్నారు.

అనురాగ్ మాలూ : ఈయన పర్వతారోహకుడు. ఓరోఫైల్ వెంచర్స్ (క్లైంబింగ్ 4SDGs)లో కీనోట్ స్పీకర్.

నిపున్ మల్హోత్రా : ఈయన నిప్మాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు.

అలోక్ మెడికేపుర అనిల్ : ఈయన నెక్స్ట్ బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్.

హిమాంశు గుప్తా : క్లైమేట్ ఏఐ కంపెనీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓగా ఉన్నారు.

తెరాష్ని పిళ్లై : ఈమె స్విస్ ఆర్ఈ కార్పొరేట్ సొల్యూషన్స్ ఆఫ్రికా విభాగం సీఈఓగా ఉన్నారు.

ఏటా 100 మందికిపైగా ప్రభావవంతమైన యువత

కాగా, సుమారు దాదాపు 1000 కార్పొరేట్ కంపెనీలు కలిసి వరల్డ్ ఎకానమిక్ ఫోరంను నడుపుతున్నాయి. ఆ కంపెనీల నుంచే వరల్డ్ ఎకానమిక్ ఫోరం నిర్వహణకు నిధులు సమకూరుతుంటాయి. ఏటా 100 మందికిపైగా ప్రభావవంతమైన యువతను యంగ్ గ్లోబల్ లీడర్ పురస్కారాలకు ఎంపిక చేస్తారు. వారికి మూడేళ్ల పాటు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలను వరల్డ్ ఎకానమిక్ ఫోరం ఏర్పాటు చేస్తుంది. వరల్డ్ ఎకానమిక్ ఫోరంకు నిధులను అందించే కంపెనీల విజన్‌కు అనుగుణంగానే ఈ కార్యక్రమాలన్నీ డిజైన్ అవుతాయి. ఆర్థిక, టెక్, ప్రభుత్వ వ్యవహారాలు, క్రియేటివ్ పరిశ్రమలు, ప్రజా సేవ వంటి విభాగాల యువతను ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు.

## నీకు, నీ అన్నకు పదవులు ఇస్తే చాలా... ఇక మాట్లాడరా?: పవన్ పై రోజా ఫైర్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

మీకు, మీ అన్నకు పదవులు, ప్యాకేజీలు ఇస్తే చాలా? మీ నోరు పెగలదా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే మీరు... ఈరోజు తిరుమలలో ఎన్నో అపరాచాలు, ఘోరాలు జరుగుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మంలో గోమాతలను పూజిస్తారని... ఈరోజు గోశాలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించడం లేదని రోజా అన్నారు. దేవుడితో ఎవరూ పెట్టుకోవద్దని చెప్పారు. తిరుమల విషయంలో ఎవరు తప్పులు చేసినా ఎంత పెద్దవారైనా కేసులు పెట్టాలని... కానీ, గోశాలలో జరిగిన విషయాన్ని బయటపెట్టిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెట్టాలని అనడం సరికాదని అన్నారు. గోశాల పరిస్థితికి కారణమైన వారిపై కేసులు పెట్టి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల్లో పవన్ కల్యాణ్ కు కూడా భాగస్వామ్యం ఉందని రోజా అన్నారు. పవన్ ఏడు కొండల మెట్లను కడగాలని చెప్పారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోశాల వద్దకు రావాలంటూ కూటమి నేతలు సవాల్ విసిరారు. కేవలం గన్‌మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో కలిసి వెళ్లవద్దని భూమనకు పోలీసులు షరతు విధించారు. కానీ, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి గోశాలకు వెళ్లేందుకు భూమన ఇంటి నుంచి బయటకు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన, వైసీపీ ఎంపీ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా రోజా అక్కడకు వెళ్లి నిరసనలో పాల్గొన్నారు.

## పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం.. రెండో రోజూ కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు

ప్రజాభూమిప్రతినిధి,పోలవరం:-

పోలవరం ప్రాజెక్టు పరిధిలో రెండో రోజూ కేంద్ర నిపుణుల బృందం మట్టి నాణ్యత పరీక్షలు చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాల్లో మట్టి నమూనాలు సేకరించారు. స్థానిక, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్‌లో దీన్ని పరీక్షిస్తామని అధికారులు తెలిపారు. వచ్చిన ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ నిర్మల, ఈఈ డి. శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కీలకమైన పనులకు శ్రీకారం : పోలవరం ప్రాజెక్టులో కీలకమైన గ్యాప్-1 రాక్ ఫిల్ డ్యామ్ పనులకు కొద్దిరోజుల క్రితమే అధికారులు శ్రీకారం చుట్టారు. జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, మేఘా ఇంజినీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాప్-1 రాక్ ఫిల్ డ్యామ్‌కు సుమారు 25 మీటర్ల ఎత్తుతో 540 మీటర్ల పొడవున దీన్ని నిర్మిస్తారు. అన్ని విభాగాలు సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు : పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు జలహారతి కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కంపెనీల చట్టం కింద వంద శాతం ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా జల హారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. వైస్ ఛైర్మన్‌గా మంత్రి నిమ్మల రామానాయుడు, సంస్థ సీఈఓగా జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ఉండనున్నారు.

80 లక్షల మందికి తాగునీరు : పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టును రూపొందించనున్నారు. 80 లక్షల మందికి తాగునీటిని అందించేలా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారు. కొత్తగా 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాగులోకి వస్తుందని ప్రభుత్వ అంచనా వేస్తోంది. దాదాపు 9.14 లక్షల హెక్టార్లకు నీటిని ఇవ్వటంతో సహా 20 టీఎంసీల వరకు పరిశ్రమలకు ఇవ్వొచ్చని స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

గ్రూప్-1 (1% రిజర్వేషన్)

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

గ్రూప్-2 (6.5% రిజర్వేషన్

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.

ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి, బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హోలేయ, హోలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలన్న షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ప్రధాని మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాజధాని నిర్మాణంపై బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి A1 మోదీ, A2 చంద్రబాబు, A3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

మొదటిపేజీ తరువాయి

వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడిం చారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

## వక్ఫ్ చట్టం-2025ను సవాల్ చేస్తూ 72 పిటిషన్లు... సుప్రీంకోర్టులో విచారణ



వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు

సమాధానం చెప్పేందుకు వారం రోజుల గడువు కోరిన కేంద్రం

తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులు డీనోటిఫై చేయబోమని తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ:వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. వక్ఫ్ బిల్లుపై సమాధానం చెప్పేందుకు కేంద్రం వారం రోజుల గడువు కోరడంతో న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు... 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు

న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు

రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య

ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు

న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ:భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు.రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.శాసన సభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని, అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

## భూకబ్జాలు..పలాస లోఅధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి తమ వద్దనున్న ఆధారాలు



ప్రజాభూమి పలాస:

పలాస కాశీబుగ్గ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి అధికార టిడిపి ప్రతిపక్ష వైసిపి తమ వద్దనున్న ఆధారాలతో నిన్న ఈరోజు గౌరవ పలాస తహసిల్దార్ గారి వద్దకు వెళ్లి పలాస కాశీబుగ్గలో జరుగుతున్న భూకబ్జాల విషయమై ఫిర్యాదులు చేయడం జరిగింది. ఇది చాలా శుభ పరిణామం అని చెప్పుకోవాలి ఎందుకంటే ఇరువర్గాల వారి వద్దనున్న స్పష్టమైన సమాచారంతో రెవెన్యూ అధికారుల వద్దకు వచ్చి భూకబ్జాల సంగతి నిగ్గు తేల్చమని చెబుతున్నారు వారిరువురికి అభినందనలు తెలియజేస్తున్నాను రెవెన్యూ అధికారులకు పనిభారం లేకుండా భూ అక్రమాలు వివరాలను కూడా ఫిర్యాదుదారులు ఇచ్చి రెవెన్యూ అధికారులు పనిభారాన్ని తగ్గించేశారు ఇది మిక్కిలి హర్షనీయండి ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైనది ఈ భూకబ్జాలు వాటిపై వస్తున్న వార్తలకు వాటిపై వస్తున్న ఫిర్యాదులకు సత్వరమే స్పందించి భూ ఆక్రమణల ద్వారా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని మరల ఆస్తులను యధావిధిగా కొనసాగించాలి ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజల నిశాంతంగా గమనిస్తున్నారు నెక్స్ట్ ఏం జరుగుతుంది అని ఆసక్తిగా గమనిస్తున్నారు ఫిర్యాదుదారుల వారు పనివారు చేశారు ఇక చేయవలసిందల్లా రెవెన్యూ అధికారులే రెవెన్యూ అధికారులు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మదిలో ఉన్న సంపద సృష్టి కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని ప్రభుత్వ ఖజానాకు తోడ్పడాలని కోరుకుందామని దువ్వాడ జీవతేశ్వరరావు పేర్కొన్నారు.



ప్రజాభూమి



# అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ

**రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ న్యాయవాది ముప్పళ్ళ సుబ్బారావును నియమిస్తూ ఆదేశాలు జారీ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన కేసుని వాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ న్యాయవాది ముప్పళ్ళ సుబ్బారావును నియమిస్తూ ఆదేశాలు జారీ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్ కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు మానవ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా స్వచ్ఛమైన ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోంది.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా, బహిష్కరించిన ఎంపీటీసీలు

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. సమావేశాన్ని వై.ఎస్. సి.పి కో ఆప్షన్ సభ్యుడు ఎంపీటీసీలు బహిష్కరించారు, అయితే ఈ బహిష్కరణలో ఏదో మతలబు ఉన్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఎంపిటిసిలు తెలిపిన వివరాల మేరకు మాకు గత కొన్ని నెలలుగా గౌరవ వేతనం అందలేదని అలాగే మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రభుత్వం పంచాయతీల గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధుల వివరాలు కూడా తెలపడం లేదని ఆరోపించారు. వీరి ఆరోపణలపై ఏవో అరుంధతిని విచారించగా వారి గౌరవ వేతనం మార్చి బడ్జెట్ సమయంలో మాత్రమే కొన్ని నెలలు రాలేదని, అవి రాష్ట్ర పరిధిలో జరిగిందని ఉన్నారు. తర్వాత కూడా వారి గౌరవ వేతనం మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపించామని త్వరలో వారి అకౌంట్లో జమ అవుతుందనిఆమె తెలిపారు.

## అప్పుల బాధతోరైతు ఆత్మహత్య

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో అప్పుల బాధతోరైతు రామకృష్ణ(49) గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకువ్యవసాయములో అప్పులుచేసుకొని, అప్పులు తీర్చలేక మనస్థాపము చెంది, గ్రామ సమీపంలో ఉన్న గోవిందు నాగేశ్వర రావుగారి పొలములో గల వేపచెట్టుకి ఉరి వేసుకొని చనిపోయినాడని రామకృష్ణుడు భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికిన కూటమికి నూకలు చెల్లినట్లే

**వైసీపీ నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ.రసూల్**

ప్రజాభూమి, పులివెందుల



ముస్లిం సమాజానికి చేటు చేసేలా కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికిన టీడీపీ, జనసేన పార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనని వైసీపీ వైసీపీ నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ.రసూల్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూవక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సమాజంలో వస్తున్న వ్యతిరే కతే దీనికి నిదర్శనమన్నారు. ముస్లింలకు అన్యాయం చేసిన టీడీపీ, జనసేన పార్టీలకు ఇపుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ రోజు ముస్లింలకు అన్యాయం చేసిన వారు రేపు తమకు అన్యాయం చేసే ప్రమాదంఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు భావిస్తున్నాయని, ఈ అభిప్రాయం ఇప్పుడు ఇప్పుడే ఈ వర్గాల్లో మొదలవుతోందన్నారు. ఇక ఏపీలో కూటమి సర్కార్ కు నూకలు చెల్లినట్లేనని చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నా రు. రాబోవు ప్రతి ఎన్నికల్లో కూటమి సర్కార్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమని, అది మరో పాతికేళ్ల వరకు సుస్థిరంగా కొనసాగు తుందని ఆయన పేర్కొన్నారు. ముస్లింలకు వైసీపీ వ్యతిరేకమన్న దుష్ప్రచారం కొంతమంది చేసే ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కానీ వక్ఫ్ బిల్లు చట్ట సవరణకు వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన వైసీపీ నాయకత్వం ముస్లిం సమాజం పట్ల తమకున్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకొం దన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతోపాటు మెజార్టీ జనం అంతా వైసీపీ వైపే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మరోసారి వైసీపీకి అన్ని వర్గాలు పట్టంకడతాయని ఆయన స్పష్టంచేశారు.

## తాగునీరు, వైద్యం, విద్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీరు, వైద్యం, విద్య పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సాయంత్రం ప్రధానమంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ యోజన (పిఎంకెకెకెవై) కింద నిర్వహించిన డిస్ట్రిక్ మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపీ పార్థసారథి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా మినరల్ ఫండ్ కింద నియోజకవర్గానికి రూ.2 కోట్లు నుంచి రూ.3 కోట్ల పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు- వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ఏర్పాట్లు

**- ఈ-వ్యర్థాల నిర్వహణ ఇతివృత్తంతో ఈ నెల స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లాలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా తీసుకున్న చర్యలు, వచ్చే వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ప్రస్తుతం తీసుకోవాల్సిన చర్యలు, ఎంఎస్ఎంఈ సర్వే, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, పీఎం సూర్యఘర్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై తదితరాలపై సీఎస్ మార్గనిర్దేశం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా వేసవిలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజావసరాలు, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ లలో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను సిద్ధం చేసి, ఇసుక కొరతకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమిని అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల మూడో శనివారం ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ ప్రధాన అంశంతో కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పర్యావరణ హిత ఈ-వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-వ్యర్థాల సేకరణపై శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఏపీఐఐసీ జెడ్ఎం కె.బాబ్జి, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు సరికొత్త ఊపు- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో మారనున్న పారిశ్రామిక రంగ రూపురేఖలు

**- విజయవాడలో స్పోక్ ప్రాంతీయ కేంద్రం అభివృద్ధికి ముమ్మర కసరత్తు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో సరికొత్త ఊపు రానుందని.. ఈ హబ్‌తో పారిశ్రామిక రంగం రూపురేఖలు సమూలంగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో టాటా ఇన్నోవేషన్ హబ్ - స్పోక్‌పై సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ (ఐటీఈ అండ్ సీ) ప్రత్యేక అధికారి దీప్తి రావులతో పాటు సమన్వయ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్టార్టప్, ఆవిష్కరణల వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ విధానాలను అమలుచేయడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం అమరావతిలో రతన్ టాట్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ హబ్‌కు అనుసంధానంగా విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపూర్‌లో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు, ప్రైవేటు నిర్వహణలో ఉండే ప్రధాన హబ్‌తో పాటు ప్రాంతీయ కేంద్రాలకు ప్రత్యేక బోర్డులు ఉంటాయని, ప్రాంతీయ కేంద్రానికి ఒక ప్రమోటర్ ప్రెసిడెంట్‌గా, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సహ ప్రమోటర్లు, ఇద్దరు స్వతంత్ర్య నిపుణులతో పాటు ప్రభుత్వం, విద్యారంగం, పారిశ్రామిక అసోసియేషన్ల నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఇందుకు ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ దరఖాస్తులు ఆహ్వానిస్తుందన్నారు. పెట్టుబడులు, ఫైనాన్సింగ్, ఇంక్యుబేషన్, భాగస్వాముల నిర్వహణ, అకౌంటింగ్, మార్కెటింగ్, కమ్యూనికేషన్ వంటి విధులను బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ నిర్వహిస్తుందని వివరించారు. విజయవాడ ప్రాంతీయ స్పోక్ కేంద్రం కార్యకలాపాల నిర్వహణకు శాశ్వత ప్రాంగణం అందుబాటులోకి వచ్చేంతవరకు తాత్కాలిక భవనంతో పాటు మౌలిక వసతులు కల్పించడం, కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడటంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో జిల్లాస్థాయి ఇన్నోవేషన్ టాస్క్ ఫోర్స్ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్య సాధనకు, స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతను సాకారం చేయడంలో విద్యా సంస్థలు, పారిశ్రామిక సంఘాలు తదితరాలు భాగస్వాములవుతాయని సమావేశానికి హాజరైన ప్రతినిధులు స్పష్టం చేశారు. సమావేశంలో విట్-ఏపీ ప్రతినిధి డా. అమీత్ చరణ్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రతినిధి ఉదయన్ బక్షి, మోహన్ స్పింటెక్స్ ప్రతినిధి వి.రమేష్, ఏపీఐఐసీ జెడ్ఎం కె.బాబ్జి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ధనమ్మతల్లుల తీర్థ మహోత్సవం..! వేలాదిగా తరలివచ్చిన భక్త జన సందోహం.

**భారీ బందోబస్తు నడుమ సాగిన తీర్థ మహోత్సవం.**

**మిరుమిట్లు కొలిపే బాణసంచా విద్యుత్ వెలుగులతో ఓరెత్తిన ప్రాంగణం.**





ప్రజాభూమి,కాజులూరు.

కాజులూరు మండలం గొల్లపాలెం, కరప మండలం కొంగోడు గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ ధనమహాలక్ష్మి (ధనమ్మతల్లుల) అమ్మావారికి తీర్థ మహోత్సవం వేలాది మంది భక్త జన సందోహం మధ్య నేత్రపర్వంగా కొనసాగింది. బుధవారం రాత్రి రెండు గ్రామాల్లోనూ కోలసంభరాలు, గారడీ, కోయమేళాలు, పలు సాస్కృతిక కార్యక్రమాలు, గరగ నృత్యాలతో జాతర మహోత్సవాలను నిర్వహించిన భక్తులు గురువారం వేకువ జామునుంచి ఆలయాల వద్ద తీర్థమహోత్సవం సందర్భంగా ధనమ్మతల్లిను దర్శించేందుకు పోటీపడ్డారు. కాకినాడ, రామచంద్రపురం, మండపేట, యానం, కొటిపల్లి తదితర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు తీర్థ మహోత్సవాలకు వచ్చి అమ్మవారిని ధర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుమారు రెండు వందలడబై సంవత్సరాల క్రితం రెండు గ్రామాల సరిహద్దుల్లో శ్రీ ధనమహాలక్ష్మి (ధనమ్మ) అమ్మావారికి రెండు ఆలయాలు నెలకొల్పబడ్డాయి. నాటి నుంచి ఈ రెండు గ్రామాల ప్రజలు ధనమ్మ అమ్మవారిని గ్రామ దేవతగా కొలుస్తూ పూజలు చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల నుంచి భక్తుల తాకిడి ప్రారంభమై క్రమేపి ఆలయం వద్ద రద్దీ పెరిగింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచెయ్యకుండా భక్తులు దూరప్రాంతాలనుంచి అమ్మవారి ధర్శనానికి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువవ్వటంతో కాకినాడ -కోటిపల్లి రోడ్లో కరప మండలం గొర్రిపూడి నుంచి కాజులూరు మండలం ఆర్యావటం వరకూ రహదారి జనసంచారంతో నిండిపోయ్యింది. సుమారు 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని. ఉంటారని నిర్వహకుల అంచనా? తీర్థమహోత్సవాల్లో బాగంగా అమ్మవారి ఆలయాలను. పరిసరఎప్రాంగణల్లోనూ పాకా, పందిళ్లు వేసి విద్యుత్ దీపాలతోనూ, బారీ కటౌట్లతోనూ సుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థ నిర్వహక కమిటి సభ్యులు తగిన ఏర్పాట్లు చేసారు. గ్రామస్తులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రహధారి పొడవునా చలివేందాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగా, మంచినీరు సరఫరా చేసారు. రాత్రి ఎనిమిది గంటల నుంచి ఆలయాల వద్ద భారీ ఎత్తున భాణాసంచా కాల్చరు. తీర్థమహోత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కరప, గొల్లపాలెం, కొరంగి. ఇంద్రపాలెం. పోలిస్ స్టేషన్ల నుంచి పోలీసు భలగాలు వచ్చి భందోభస్తు నిర్వహించారు. ఆలయాలు కాకినాడ-కోటిపల్లి రహదారిపై ఉండటంతో తీర్థమహోత్సవ సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా వాహనాలను పోలీసులు గొల్లపాలెం పంచాయతి వెనుక రహదారి నుంచి కొంగోడు మీదుగా గొర్రిపూడి వైపునకు మళ్లించారు. కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్కుమార్. కరప ఎస్సై సునీత తదితరులు బండోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## భూ సమస్యలు, ఇతర సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు

**అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్**

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి:

కృష్ణా జిల్లా నాగాయలంక మండలానికి చెందిన కొక్కిలిగడ్డ ఏడుకొండలు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కూతురికి చెందిన ఐదు ఎకరాల భూమిలోని వరి పంటను మెండు లక్ష్మీనారాయణ, కొక్కిలిగడ్డ మహాలక్ష్ముడు కోసుకెళ్లారని.. దీనిపై పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. వారు తమను చంపేందుకు యత్నిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు పంట నష్టపరిహారంతో పాటు.. ప్రాణ రక్షణ కల్పించాలని నేతలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. అర్జీలు స్వీకరించిన నేతలు అధికార్లతో ఫోన్లలో మాట్లాడి.. సమస్యలను వివరించి పరిష్కరించాలని ఆదేశించారు. కడప జిల్లా కలసపాడు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన పిట్టం అనురాధ విజ్ఞప్తి చేస్తూ.. దామిరెడ్డి రోశిరెడ్డి అనే వ్యక్తి తన వద్ద రూ. 36,15,000 లు తీసుకొని తిరిగి ఇవ్వమంటే తమనే బెదిరిస్తున్నాడని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను చంపేదుకు వెంబడిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె అభ్యర్థించింది.

తమకు పూర్వికుల నుండి వస్తున్న పొలాన్ని ఎండోమెంట్ వారిదని.. ఎటువంటి ఆధారాలు లేకుండా తమ భూములను నిషేధిత జాబితాలో చేర్చారని.. దీనిపై విచారించి తమ సమస్యను పరిష్కరించాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన చివుకుల హనుమయ్య శాస్త్రి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలానికి చెందిన గొల్లపూడి సీతారాం విజ్ఞప్తి చేస్తూ.. తర తరాలుగా తమ స్వాధీనంలో ఉంటూ.. అనుభవిస్తున్న తమ పొలంను గతం ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా 22%ఖ% లో పెట్టారని.. దాన్ని సరిచేసి తమకు పాస్ పుస్తకాలు ఇప్పించాలని అర్జీ ఇచ్చారు.

పల్నాడు జిల్లా నర్సరావు పేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోనుగుంట్ల రాజశేఖర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని సర్వే చేయిచి హద్దులు నిర్ణయించి తమ వద్ద ఉన్న దస్తావేజుల ప్రకారం భూమిని అడంగల్ లో నమోదు చేయాలని విన్నవించారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం గిరినగర్ కు చెందిన వినయ్ కుమార్ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వం తమకు ఇచ్చి గత 30 సంవత్సరాలనుండి తమ స్వాధీనంలో ఉన్న భూమికి %ఎ్శ్రీఖ% లో రికార్డులు మార్చి.. అగ్ర కులస్తుల వ్యక్తి పేరుమీదకు మార్చారని.. దయ చేసి తమ వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కడప జిల్లా కలశపాడు మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాకల వెంకట సుభానయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వృద్ధురాలైన తన భార్య ఇంట్లో ఉండగా.. లైన్ మెన్ తమ ఇంటికి వచ్చి మరో మీటర్ బిగిస్తామని చెప్పి తమ ఇంట్లోని కరెంట్ మీటర్ పీక్కు వెళ్లి సంత్సరం గడుస్తున్నా.. ఇంతవరకు మళ్లీ బిగించలేదని.. వెంటనే అధికారులు మీటర్ బిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన శాఖమూరి ధనలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు ప్రకాశం జిల్లా కొనకణమిట్ల మండలం వెలిగండ్ల గ్రామంలో భూమి ఉందని.. దాన్ని తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటే మరొకరు ఆ భూమిలోకి వచ్చి తమదని దౌర్జన్యం చేస్తున్నారని.. దీనిపై తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా ప్రజా పరిషత్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పోలవరంఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని స్థానిక సమస్యలు ఏకూరు పెట్టారు. మా పోలవరం నియోజకవర్గం ఎస్టీ కాన్సెన్సీ కొంచెం వెనకబడిన నియోజకవర్గం కావున, జెడ్పి చైర్ పర్సన్ మా నియోజకవర్గ అభివృద్ధికి మీతరుపు ప్రత్యేకమైన నిధులు కేటాయించి పోలవరం నియోజకవర్గం అభివృద్ధిలో పాటుపడాలని కోరారు.అదేవిధంగా ఇది వేసవి కాలం కాబట్టి కొన్ని ప్రాంతాలలో త్రాగునీటి లేక ఇబ్బంది పడుతున్న వారికి మీ తరఫున వాటర్ ట్యాంక్, నీటి సౌకర్య కలెక్షన్స్ మంజూరయ్యేలాగా చేయాలని కోరారు.

## జనసేన నాయకుడి ఇంట్లో వివాహా రిసెప్షన్‌కి హాజరైన ఎమ్మెల్యే బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పి అంకంపాలెం గ్రామంలో జనసేన నాయకులు పత్తి వీరస్వామి ద్వితీయ పుత్రుడి వివాహ రిసెప్షన్‌కి ఎమ్మెల్యే బాలరాజు హాజరై వధూవరులను ఇరువురిని ఆశీర్వదించారు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము ,ఎంపీటీసీ నాని శ్రీను, వ్యాపారవేత్త రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గర్భిణీలు, బాలింతలు తాజా ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలనీ సిడిపిఒ పి నాగలక్ష్మి అన్నారు. 7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం కూనవరం ప్రాజెక్టు అధికారిని పి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు అంగన్వాడి సెంటర్, గ్రామ, పంచాయతీ, సెక్టార్స్, మరియు మండల స్థాయిలలో విజయవంతంగా జరుగుతున్నాయి. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో 7వ పౌష్టికాహారం పక్షోత్సవ కార్యక్రమంనీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ సరస్వతి, మండల అభివృద్ధి అధికారి శ్రీ రామాంజనేయ ప్రసాద్ హాజరయ్యారు. వీరు తల్లులను ఉద్దేశించి పౌష్టికాహారం, ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. తరువాత తల్లులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. సిడిపిఒ పోషణ వాటిక అంగన్వాడి కేంద్రము నందు పండించిన ఆకుకూరలు, కూరగాయలు తల్లులకు పంచారు. ఇటువంటి పౌషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ప్రథమ్ కోఆర్డినేటర్, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు , జి ఎం ఎస్ కె, హెల్త్, వెలుగు, లయన్ డిపార్ట్మెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ పీడీఎఫ్ పెండింగ్ లిస్ట్ వచ్చింది.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని వడ్డీగూడెం పంచాయితీ పరిధిలోని వడ్డిగూడెం, వి.ఆర్.పురం గ్రామాలకు సంబంధించిన, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులవుతున్న పీడీఎఫ్ పెండింగ్ లిస్ట్ ను మళ్లీ గురువారం సచివాలయంలో అధికారులు సందర్శకులకు ప్రవేశ పెట్టారు. వడ్డీగూడెం గ్రామానికి చెందిన 115 పీడీఎఫ్ పేర్లు రాగా, వి ఆర్ పురం గ్రామానికి చెందిన 498 పెండింగ్ పేర్లు వచ్చాయి. కొద్ది రోజుల క్రితం కూడా పెండింగ్ లిస్ట్ రావటంతో నిర్వాసితులు అన్ని జిరాక్స్ కాపీలను అధికారులకు అందించారు. కానీ మళ్లీ ఈ పెండింగ్ లిస్ట్ రావటంతో నిర్వాసిత ప్రజలు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు.

## రాజుపేట కాలనీలో ఇంటి నిర్మాణ మూల్యాంకనం పత్రాలు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రాజుపేట కాలనీ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఇంటి నిర్మాణ మూల్యాంకనం పత్రాలను పోలవరం నిర్వాసిత ప్రజలకు స్థానిక సర్పంచ్ శారద, ఎం.పి.టి.సి.భాగ్యలక్ష్మీ, ఉపసర్పంచ్ ముంజవు రాము చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి ఏటా వచ్చే గోదావరి వరదలకు ఎన్నో అష్ట కష్టాలు పడుతున్న నిర్వాసిత ప్రజలకు, ఏళ్ల స్వప్నం నిజమవుతుంది. ఎన్నో ఒడుదుడుకుల మధ్య ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా!నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. పోలవరం ప్రాజెక్టు, నిర్మాణానికి సమాంతరంగా!నిర్వాసితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ఈ టెక్చర్ వ్యాల్యూ కార్యక్రమంలో, వి.ఆర్.ఓ, పోలవరం సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు నిత్యవసర కిట్లు పంపిణీ చేసిన గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు, గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసాలో భాగంగా గురువారం మండలంలోని మారుమూల ఆదివాసీ గ్రామం అయిన సున్నం మట్కా గ్రామంలో ఆర్థిక భరోసా నిత్యావసర కిట్లు చిన్న మట్టపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పిట్టా రామారావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. గామా ఏం సీ ఒ శీలం ముత్తయ్య ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలకు ఈ వితరణ అందించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ పిట్ట రామారావు మాట్లాడుతూ గామా ఫౌండేషన్ వారు ఆరోగ్య ఆర్థిక అవసరాల కోసం మంచి విలువలు తో కూడిన ఆర్గానిక్ నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గామా ఫౌండేషన్ ఏమ్ సీ వో శీలం ముత్తయ్య, సభ్యులు మడకం రాజు, ముచ్చిక మహేష్, సున్నం మట్కా గిరిజనులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం.

**కొల్లేరు సమస్య పరిష్కారానికి మొదటి అడుగు పడింది.**
**ఎట్టకేలకు ఎన్డీఏ ప్రభుత్వాల కృషి ఫలించింది.**
**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



కొల్లేరు ప్రాంత ప్రజల వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు మూడు నెలలు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి మొదటి అడుగు పడిందని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాల మార్గదర్శకత్వంలో తనతో పాటు కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి చేసిన కృషి ఫలించిందని ఎంపీ స్పష్టం చేశారు. కొల్లేరు సరిహద్దులు నిర్ణయించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన చర్యలతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురికావలసిన పరిస్థితిని ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి వివరించడం జరిగిందని ఎంపీ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వచ్చారని ఎంపీ వెల్లడించారు. కొల్లేరు ప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన భరోసా మేరకు సుప్రీంకోర్టు ఆశ్రయించడం జరిగిందని ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రజల వాదనలు వినేందుకు సుప్రీంకోర్టు సానుకూలత వ్యక్తం చేస్తూ మూడు వారాల గడువు ఇవ్వడం ఊరట లభించిందని ఎంపీ పేర్కొన్నారు. సమగ్ర వివరాలతో జిల్లా కలెక్టర్ నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో సమర్పిస్తారని ఎంపీ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వాలు కొల్లేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాయని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ప్రజాభూమి,బుట్టాయగూడెం



రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బాలు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం అన్నారు. త్వరలో విడుదల చేయనున్న డి ఎస్ సి నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాలు రిజర్వేషన్లు సమానంగా అందేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలిపారు. ఎస్సీ ఉప వర్గీకరణ క్రింద గ్రూపులో-1లో 12 ఉపకలాలకు1శాతం,గ్రూపులో -2 లో 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూప్-3 లో 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలాగా ఆమోదం తెలిపిందని, అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లో వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెప్పారు. దళితులు, గిరిజనులు షెడ్యూల్ కులాలుగా షెడ్యూల్ తెగలుగా గుర్తించిన సమాన అవకాశాలు అందించే లక్ష్యంతో రాజ్యాంగం ఆర్టికల్ 16 (4)తో రిజర్వేషన్లు తీసుకొచ్చిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైందని గుర్తు చేశారు. 2001 జనగణ ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని షెడ్యూల్ కులాల్లో 49.2 శాతం మాదిగ,41.6 మాలలు ఉండగా,2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078 మంది వీరిలో మాదిగలు 67,02,609 కాగా మాలలు 55,70,244 మాదిగ జనాభా మాలల కంటే 11,32,365 మంది ఎక్కువని ఆయన వివరించారు. 1994లో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా జులై 7న ప్రకాశం జిల్లా ఈదురుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఏర్పాటు అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరక కృష్ణారాజు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కప్పల నాగేశ్వరరావు( జోష్), బేధంపూడి దాసు, గొల్లపల్లి రాజు, పాల్గొన్నారు.

## వంశీ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన మండల బిజెపి నాయకులు

### బెల్ట్ షాపు వల్ల అనారోగ్యంతో మృతి చెందిన వంశీ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



బెల్ట్ షాపు వలన అనారోగ్యంతో మృతి చెందిన వంశీ కుటుంబాన్ని మండల బిజెపి నాయకులు పరామర్శించారు.జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలోని ఇటీవల మృతి చెందిన కాకాని వంశీ వయస్సు (22 )సంవత్సరాలు వారి కుటుంబ సభ్యులను పాలచర్ల రాజవరం గ్రామంలో ఇంటి వద్ద ప్రమర్శించారు. ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సంఘటన పైన పలువురు మహిళలు పలు ఆరోపణ చేశారు. నేటి వరకు కూడా గొలుసు దుకాణాలను తొలగించుకుపోవడంతో చారు వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పైన చింతిస్తున్నామని, ఇటువంటివి పూనరావృతం కాకుండా చూస్తామని వారన్నారు. జిల్లా ఉన్నతాధి కారులతో నూ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చాత్రాతి లీల ప్రసాద్ , మండల బిజెపి గౌరవ అధ్యక్షులు కొండపల్లి దుర్గాప్రసాద్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు మండల సెక్రెటరీలు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి,నిర్మాణ పనులలో అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి.

**మంజూరైన పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి గ్రౌండింగు పనులుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.**
**సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీ సిఈవో కి చైర్ పర్సన్ ఆదేశాలు.**
**ఉభయ జిల్లాల జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ...**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.





ఉభయ జిల్లాలో అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పరిషత్తు సిఇవో,ఉభయ జిల్లాల అధికారులు,జిల్లా పరిషత్తు సభ్యులతో కలసి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ 1 వ,7 వ స్థాయి సంఘాల సమస్యలు, రెండవ విడతగా 2,3,4,5,6 స్థాయి సంఘాలు సమస్యలుపై సమీక్షంచారు. మొదటిగా వివిధ శాఖల అధికారులు జిల్లాలో మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి లో పనులు వాటి వివరాలు, ఇంకా జరగవలసి ఉన్న పనుల వివరాలను వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్పర్సన్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దశలవా ఒక్కొక్కటి ఇచ్చిన హామీలను నెరవేర్చు తున్నారని అన్నారు. జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించుటకు అందరు సహకారంతో ముందుకు సాగుతున్నామని, అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. జిల్లాలో మంజూరైన కొన్ని పనులు పూర్తిచేయని కారణంగా ఇంకా కొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్తు సమావేశాలకు ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా నుండి అధికారులు హాజరు కాకపోవడంతో హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఈ సందర్భంగా సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీ సిఈవో కు జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో కె.భీమేశ్వర రావు,ఉభయ జిల్లాల వివిధ శాఖల అధికారులు,జిల్లా పరిషత్తు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, దళారుల దోపిడీని అరికట్టాలి

**- ఏ.పీ .ఆర్. సి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్**

ప్రజా భూమి పెద్దాపురం



ఆర్ బి కే సెంటర్లో తక్షణమే సీ.ఎం.ఆర్ ను ఓపెన్ చేయాలని, దళారీల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం పులిమేరు గ్రామం, ఆర్ బి కే సెంటర్ ఎదురుగా సామర్లకోట టు పత్తిపాడు రోడ్డుపై రైతులు రాస్తారోకో నిర్వహించి, తమ నిరసన తెలియజేశారు. సుమారు గంట సేపు రోడ్డుమీద బైఠాయించి, నినదించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్ లు మాట్లాడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వ్యయ, ప్రయాసలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి ఒకపక్క వాతావరణం బాగోక రైతులు ఆందోళన తో ఉన్న సమయంలో ఆర్ బి కే సెంటర్లో సీ.ఎం.ఆర్ ఓపెన్ అవ్వలేద నే నెపంతో ప్రైవేట్ వ్యాపారులు(రైస్ మిల్లర్లు) సిండికేట్ అయ్యి తక్కువ ధరకు ధాన్యాన్ని కొని, రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని విమర్శించారు. ఒకపక్క వాతావరణం బాగోక రైతులు తక్కువ ధరకే తమ ధాన్యాన్ని అమ్ముకోక తప్పడం లేదని వాపోయారు. ముందుగా 77 కేజీల కు 1400 రేటు కట్టి, మరలా వాతావరణం లొ మార్పులు గమనించి, 1250 రూపాయల రేటుకు తగ్గించి దళారులు రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఒకపక్క జిల్లా కలెక్టర్ ఆర్ బి కే సెంటర్లు ఓపెన్ చేసాము, గిట్టుబాటు ధరకే రైతుల పంటలను కొంటామని ప్రకటిస్తున్నారు గాని అది క్షేత్రస్థాయిలో అమలు కావట్లేదు అన్నారు. ఇప్పటికే పెద్దాపురం మండలంలో ఇంచుమించు 75% ధాన్యం అమ్మకాలు జరిగిపోయాయి అన్నారు. రైతులు కనీసం పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారని అన్నారు. తక్షణమే ఆర్.బి.కె సెంటర్లో సి.ఎం.ఆర్ ను ఓపెన్ చేసి, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు(వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, కర్నాకుల రామలింగేశ్వర రావు, ఎల్లే సత్తిబాబు, బీడీలు నాగేశ్వరరావు, వర్ధనపు శివాజీ, దాకే నాగరాజు, దాకే సులేమాన్ రాజు, కొండపూడి వీర్రాజు తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాభూమి
కాకినాడ

## ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో గురువారం వారపు సంత నిమిత్తం వేసవి తాపానికి దాహస్తులకు దాహం తీర్చుటకై వడ్డీ క్రిస్టియన్ బాబు ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయబాబు ప్రారంభించగా, కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, తిరగటి సత్యనారాయణ, పబ్లిక్ స్కూల్ మాస్టర్ సత్యనారాయణ , వరుపుల చిట్టిబాబు సిరుపరపు బాబురావు, రైతు సహదేవుడు, చలంచర్ల నాగేశ్వరరావు ఊర నాని , చందువోలు రాజా సంఘ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## తుని రాజా గ్రౌండ్ లో టి20 పవర్ క్రికెట్ టోర్నమెంట్

### జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాభూమి తుని

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సివిల్ సప్లైస్ డైరెక్టర్ బోడపాటి శివదత్ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచి ప్రోత్సహించే దిశగా మరో ముందడుగు వేశారు తుని రాజా గ్రౌండ్ లో, ఎస్ కె ఎస్ పి టి, టి 20 పవర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు రంగం సిద్ధం చేశారు గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిలుగా బోడపాటి కాంతాం,జనసేన పార్టీ నాయకులు దండెం రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు రైల్వే మెంబెర్ బోడపాటి శ్రీను.జల్లు సత్యనారాయణ,టీడీపీ నాయ కులు శ్రీను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతా కలిసికలిసి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు శుక్రవారం నుంచి మ్యాచ్లు ప్రారంభమవుతాయని ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరు అవుతరానికి జనసేన పార్టీ రాష్ట్రా సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివ దాత్ తెలిపారు

## జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ముమ్మిడివరం ఇంచార్జ్ పొన్నాడ సతీష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ



ప్రజా భూమి కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనను ముమ్మిడివరం ఇంచార్జ్ పొన్నాడ సతీష్ , ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి జిల్లాలోని పలువురు జడ్పిటిసిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గోపాలపురం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్వగృహానికి చేరుకుని పూలమాలలు సాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఆటలు ఆడటం ద్వారాఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం కల్గుతుంది. కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ లోని జె. ఎన్. టీ.యు.సి.కే లో జరిగిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ కు ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పాల్గొన్నారు. కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ లో కాకినాడ (జె ఎన్ టీ యు సి -కే ) స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్ పి బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ సమాజంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతున్నారని ఆలా కాకుండ తనకు ఈ ఉద్యోగం రావాల్సిందే నని పట్టుదలతో చదవాలన్నారు. అది ఒక్కటే గురిగా చేసుకుని, పోటీ పరీక్షలకు సంసిద్ధం అయితే తప్పకుండ విజయం సాధించగలరన్నారు.స్పోర్ట్స్ అనేవి మనకు పోటీపడే తత్వాన్ని పెంచుతుందని, గెలుపోటములను సమానంగా స్వీకరించడం లాంటివి స్పోర్ట్స్ ద్వారా గ్రహించగలుగుతామన్నారు. స్పోర్ట్స్ ఆడడం ద్వారా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండగలుగుతామని ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జె ఎన్ టీ యు సి వైస్ ఛాన్సలర్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం క్రీడలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందచేశారు.



## ఘనంగా దవులూరి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి గండేపల్లి.

వైయస్సార్సీపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ దవులూరి దొరబాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సామర్లకోట ప్రసన్నాంజనేయ నగర్ లో గల దొరబాబు నివాసంలో పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరి వైసీపీ ఇంచార్జ్ దొరబాబు కు పూల మాలలు గజ మాలలు వేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు నాయకులు గజ మాలతో, దుస్సాలువాలతో సన్మానించి బారీ కేక్ కోయించి వేడుకలు నిర్వహించారు. దవులూరి దొరబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు సహకరించినకూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

### ప్రత్తిపాడు నియోజకవర్గ దళిత నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



దళితుల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడు తుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రి మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు,కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బచ్చుల నాగశివ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు,ఎస్సీ నాయకులు పలివెల సతీష్,రాజాల చిట్టిబాబు గురువారం అన్నారు.ఈ సంద ర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేసారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే సత్యప్రభకి రుణపడి ఉంటామని అన్నారు.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు దళిత నాయకులతో కలిసి వారు హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టారని,ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని, గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం,గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు వారు తెలిపారు.విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్సీ ఉపకులాల ఏకీకృత,సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసికోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడ్డా రాజేంద్రప్రసాద్, చింతపల్లి నూకారావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జగ్గంపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్సీ ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు కలిసి కేక్ కట్ చేసి నాయకులకు అభిమానులకు స్వీటీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో ఆయన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నామని తండ్రికి తగ్గ తనయుడిగా జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నవీన్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ముఖ్యంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆడ బిడ్డలకు 20 వేల రూపాయల పెళ్ళికానుక అందిస్తున్నారని ఆడబిడ్డల మనసుల్లో ఒక అన్నగా స్థానం సంపాదించుకున్న ఆయన మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ జోగారావు, రాయి సాయి, నల మాటి ఆనంద్, వేలిశెట్టి బుజ్జి సాంబత్తుల చంద్రశేఖర్, వైభోగుల కొండబాబు యాదవ్, పలివెల యేసు రాజు, శేఖర్ అధినేత శేఖర్, దేగల సత్తిబాబు, నండ్ల చిరంజీవి, కోడూరి రమేష్, వాకా రెడ్డి, కురుమళ్ళ శ్రీను, మెరుకుర్తి రాజు, తుమ్మల కిషోర్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ

ప్రజా భూమి జగ్గంపేట






రామవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ, సిబ్బంది,రైతులు ప్రకృతి వ్యవసాయంపై నినాదాలు, అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి గురువారం ర్యాలీ చేయడం జరిగింది రామవరం పరిధిలో ఉన్న సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడబాల వెంకటేశ్వరరావు ప్రకృతి వ్యవసాయం గురించి వాటి ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్ గురించి మాట్లాడడం జరిగింది ఏవో రెడ్ల శ్రీ రామ్ రైతులందరికీ 365 రోజులు భూమిని పలు పంటలతో కప్పి ఉంచాలి అలాగే ఏపీ సీఎన్ఎఫ్ గ్రామం లో పిఎండిఎస్ విత్తనాలు వేయించాలి అలాగే నాన్ ఏపీ సీఎన్ ఎఫ్ గ్రామం లో కూడా నవధాన్యాలు వెయ్యమని ఎవో చెప్పడం జరిగింది సిసి రామకృష్ణ వర్మీ కంపోస్ట్ గురించి అలాగే సంఘంలో ఉన్న సభ్యుల చేత డాబా గార్డెన్స్ వేయించమని చెప్పడం జరిగింది ఎన్ ఎఫ్, ఎఫ్ రమణి అంగన్వాడి సెంటర్స్ దగ్గర 365 రోజులు ఉండేలా న్యూట్రి గార్డెన్ వేయించమని చెప్పడం చెప్పారు అలాగే ప్రతి రైతు కూడా పీఎండిఎస్ విత్తనాలు వేయించాలని ప్రతి ఎల్ శ్రీ కి చెప్పడం జరిగింది వి ఏ ఏ లింగేశ్వర రావు పిడుగు సంతోష్ రైతులందరికీ పిఎండిఎస్ విత్తనాలు గురించి వాటి ఉపయోగాలు గురించి వివరించడం చెప్పడం జరిగింది ఎం టీ భాస్కరరావు పలు పంటలు వెయ్యడం వల్ల రైతులకు వచ్చే లాభాలు గురించి నాటు విత్తనాలు వాడడం వల్ల మనకు వచ్చే దిగుబడి బాగా పెరుగుతుందని వివరించడం జరిగింది ఎన్ ఎఫ్ ఎల్ టు రాజేష్ గ్రామసభ ఎందుకు ఏర్పాటు చేశారో దాని యొక్క ముఖ్య ఉద్దేశం గురించి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి గ్రామ పెద్దలతో మీ సహాయ సహకారాలు మాకు ఉండాలని అడగడం జరిగింది అలాగే ఎస్ టు ఎస్ రైతులకు గ్రామంలో ఉండే బెస్ట్ రైతులు మండపాక సత్యనారాయణ, గంధం నాగరాజు,దొడ్డ శ్రీను,నీలం రామకృష్ణ,నీలం సూరిబాబు, గాది శ్రీను, జుత్తుక అర్జునుడు,మొగిలి స్వామి, రైతులకు సన్మానాలు చేయడం జరిగింది హాజరైన వారు వీ ర్ వో చిన్న చక్కరావ్ సెక్రెటరీ రాఘవ , ఎన్ ఎఫ్ ఎల్ టు రాఘవ్ ఎన్ఎఫ్ఎల్ టు కృష్ణవేణి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది అంగన్వాడి టీచర్స్ గ్రామ ప్రజలు డోక్రా మహిళలు హాజరు కావడం జరిగింది.

## ఘనంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు

### యువతకు ఆదర్శం జ్యోతుల నవీన్ రాజకీయ జీవితం పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు



ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి చిన్నపిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతుల నవీన్ రాజకీయ జీవితం యువతకు ఆదర్శమని తన తండ్రి రాష్ట్రస్థాయి నాయకుడైనా సరే తను గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాలని ఇర్రిపాక సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి జగ్గంపేట జడ్పిటిసిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా తన మార్కు రాజకీయాలతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నే అభివృద్ధి



పథంలో నడిపించి వంద సంవత్సరాల జిల్లా పరిషత్ శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారని అన్నారు. రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆడబిడ్డలకు తన ఫౌండేషన్ ద్వారా 20000 పెళ్ళికానుక అందిస్తున్నారంటే అది సామాన్యమైన విషయం కాదని ఈరోజు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాన్ని తీసుకున్నారని ఆయన పుట్టినరోజు మా గ్రామంలో నిర్వహించడం చాలా అందంగా ఉందని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం (చిన్న) రామవరం ఎంపీటీసీ సభ్యులు దొడ్డ శ్రీను, జనసేన మండల తెలుగు యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్,చనిపోయిన నూకరాజు, నీలం నాగులు, అడబాల అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండపాక పెద్దకాపు, అడపా చక్ర రావు, మరుకుర్తి గంగాధర్, శాఖ వీర్రాజు మండపాక సత్యనారాయణ అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా.. రోగులకు పండ్లు స్వీట్లు పంపిణీ

### ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు..

ప్రజా భూమి గోకవరం



మండల కేంద్రం గోకవరంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఈనేపథ్యంలో ప్రభుత్వ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము మాజీ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు స్వీట్లు కూల్ డ్రింక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి జ్యోతుల నవీన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా..అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాస్, పిట్ట అరుణ్, అల్లాడ అరుణ, మాట్లాడుతూ.. ప్రజలకు మంచి సేవలందించే ప్రజా నాయకుడు జ్యోతుల నవీన్ అని పేర్కొన్నారు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండు పంపిణీ చేసే సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు జగ్గంపేట నియోజకవర్గం లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ పాత్ర కీలకమని తెలియజేశారు ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజ కుమారి, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ ఝాన్సి, నాయకులు పోసిన ప్రసాద్, పులపర్తి బుజ్జి, గునిపే భరత్, లాజర్, మేడిశెట్టి వీరబాబు, చీకట్ల రాజు తదితర నాయకులు అభిమానులు ,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి


## వైకాపా నాయకులకు పరామర్శ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వివిధ కేసుల్లో ఉపకారాగారంలో ఉన్న వైకాపా నాయకులను గురువారం వైకాపా నేతలు వేణురెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఇటీవల వివిధ అంశాల్లో వైరల్ అయిన సంఘటనల్లో పోలీసులు వైఎస్ఆర్సిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నవీన్ లను పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. వీరితోపాటు వైకాపా నాయకులు సూరి, శివ ఉపకారాగారంలో రిమాండ్ లో ఉన్నారు. ఈ నేపథ్యంలో వైకాపా నేతలు సబ్ జైలు వద్ద ఆయా నాయకులను కలిసి పరామర్శించారు. అధైర్యపడవద్దని, అందరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఆసిఫుల్లా, ఎన్ ఏ శివ, తిప్పే రుద్రయ్య, నక్కలపల్లి శ్రీరామరెడ్డి, దాదాపీర్, ధనుంజయ రెడ్డి మనోజ్, ఫరూక్, హనుమంత్ రెడ్డి, నవీన్, అబ్రహం, రామాంజి, హరి, రవిరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### -సిపిఐ నాయకుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల వివాదాలకు కారణమైన వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని మార్పులు చేయడం జరిగిందని, వెంటనే ఆ మార్పులు చేసిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ కాలనీలో జరిగిన సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడారు. వక్ఫ్ అంటే ఏమిటి, వాటి గురించి వివరణ 2025 వక్ఫ్ సవరణ బిల్లు గురించి తెలియజేశారు. అలాగే త్వరలో జరిగే వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ యాక్ట్ 2025 కు వ్యతిరేకంగా హిందూపురం పట్టణంలో జరిగే ర్యాలీలో సిపిఐ శ్రేణులు భాగస్వామ్యం అవుతున్నట్లుతెలిపారు.తమ పార్టీ ఎంపీలు, జాతీయ కార్యదర్శి దీనిని వ్యతిరేకిస్తూ మైనారిటీల మనోభావాలను గౌరవించాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారని తెలిపారు. సిపిఐ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, సుప్రీంకోర్టులో ఛాలెంజింగ్ కేసు సిపిఐ వేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు మారుతి రెడ్డి, సమీవుల్లా, నౌషాద్, ఇమ్రాన్ ఖాన్, హరుణ్, ముస్తఫా, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## బకాయి ఫీజులు వెంటనే విడుదల చేయాలి

### -ఐటిఐ కళాశాలలో పి.డి.ఎస్.యు. నూతన కమిటీ ఎన్నిక-జిల్లా కార్యదర్శి బాబావలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం బకాయిలు ఉన్న ఫీ రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. గురువారం హిందూపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో 21 మందితో పి. డి.ఎస్ మ.యు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ, ఐటిఐ విద్యార్థులకు గత సంవత్సరానికి సంబంధించిన అమ్మ ఒడి పథకం కింద ప్రతి ఐటిఐ విద్యార్థికి రావాల్సిన రూ.16,200 లలో కేవలం రూ.4100 మాత్రమే వచ్చాయని తెలిపారు. గత సంవత్సరానికి సంబంధించిన నిధులు కూడా ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, దీని కారణంగా ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఫీజులు కట్టలేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బులు కట్టలేని పలువురు విద్యార్థులు చదువు సగంలోనే మానేసే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని, అదే విధంగా ఈ సంవత్సరానికి సంబంధించిన తల్లికి వందనం కూడా సరైన సమయానికి ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ తోపాటు తల్లికి వందనం పథకాన్ని నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు విక్రమ్, మహేష్, సురేష్, నాగేంద్ర, మంజునాథ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కొత్త హంగులకు శ్రీకారం

### - నూతనంగా బ్యాటరీ కార్ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం నగర శివారులోని శిల్పారామంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో కొత్త హంగులు సంతరించుకుంటున్నాయి. తాజాగా గురువారం శిల్పారామంలో బ్యాటరీ కార్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అందులో ప్రయాణిస్తూ పార్కు మొత్తం తిరిగారు. శిల్పారామం మొత్తం చూసేందుకు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా, చిన్న పిల్లలకు వినోదం కోసం, అలాగే మ్యారేజ్ ఫోటోషూట్ కు వచ్చే వారికి ఈ బ్యాటరీ కారు ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా శిల్పారామంలో ఉన్న సమస్యల్ని ఎమ్మెల్యే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తు, కొత్త బోర్ ను ఏర్పాటు చేయడానికి ఆదేశాలిచ్చారు. అలాగే కొత్త టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి, శిల్పారామం పార్క్ లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శిల్పారామంలో నెల వ్యవధిలో పెడల్ బోటింగ్ యాక్టివిటీ ప్రారంభించాలని ఆదేశించారు. పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని, ఒ?క ప్రత్యేక అనుభూతి ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. శిల్పారామం ఏవో శివ ప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే మెరుపు సమ్మె-కార్మికులను రెగ్యులర్ చేస్తే ఆప్కాస్ రద్దుకు స్వాగతిస్తాం

### -గడ్డి తింటూ మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్





రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించక పోతే సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాస్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, జీఓ నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులందరికీ రూ.21వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా గురువారం సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వినూత్నంగా ఇందిరాపార్క్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు గడ్డి తింటూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని నమ్ముకుంటే కూడు కూడా కరువైందంటూ, నాడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధమంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ శోభన్ రెడ్డికి వినతిని అందించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, పురపాలక సంఘంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు వాటర్ వర్క్స్, స్ట్రీట్ లై టింగ్, ఆఫీస్ స్టాఫ్, పంప్ హౌస్ వర్కర్స్, వాల్ ఆపరేటర్స్, డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్ లు అప్కాస్ లో పనిచేయడం జరుగుతోందన్నారు. ఆప్కాస్ లో పనిచేస్తున్న కార్మికులందరిని రెగ్యులర్ చేస్తే మంత్రివర్గం నిర్ణయానికి కట్టుబడి ఆప్కాస్ రద్దుకు స్వాగతిస్తామన్నారు. లేనిపక్షంలో మెరుపు సమ్మెకు సిద్ధమవుతామన్నారు. ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు రూ. 7 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని, దహన సంస్కారాలకు రూ. 20వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిస్క్ అలవెన్స్, టి. ఎ, డి. ఎ లు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ (10సంవత్సరాలకు రూ.75,000) ఇవ్వాలని, ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అదే విధంగా స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, కార్మికులకు అవసరమైన పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షులు కే.మల్లికార్జునతో పాటు నాయకులు అనంద్, రామచంద్ర, నారాయణ, బాలాజీ, చంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, కవితమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు..

## "ఎస్సీ, ఎస్టీ, బీసీల" గ్రీవెన్స్ అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

### అధికారులు అందరూ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ కు తప్పకుండా హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వర్గాల వారి నుండి ఫిర్యాదుల సేకరణకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి. రమణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డి డి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జయంతి రామ్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయాలని కొంతమంది సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు (గురువారం) ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఆగస్టు మాసంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు పరిష్కరించబడ్డాయని, ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 238 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించే రోజున ప్రతి ఒక్క జిల్లా అధికారి తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. వీరే కాకుండా మహిళలు వికలాంగులు, గిరిజనులు మీ దగ్గరికి వచ్చే అర్జీదారు చాలా దూరం నుండి చాలా ఇబ్బందులు పడి మీ వద్దకు వస్తే వారు చెప్పే విషయాన్ని ఓపికతో విని పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా అధికారి వద్దకు వెళ్లిన సమస్య పరిష్కారం అవుతుందని అర్జీదారునికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం సర్వతోముఖాభివృద్ధికి నిధులు కేటాయించాలి

### -ఆర్థిక సంఘం ద్వారా మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలి

### -16వ ఆర్థిక సంఘం సమావేశంలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు విరివిగా చేయాలని ఆర్థిక సంఘం సభ్యులు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పగారియాను కోరారు. గురువారం తిరుపతిలో జరిగిన 16 వ ఆర్థిక సంఘం సమావేశంలో ఆర్థిక సంఘం సభ్యుని హోదాలో ఆయన పాల్గొని మాట్లాడడంతో పాటు నిధుల మంజూరులో హిందూపురం కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సంఘం చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 16వ ఆర్థిక సంఘం కమిషన్ పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి మున్సిపాలిటీల ప్రగతికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగామున్సిపాలిటీలో విద్యుత్తు బకాయిలు అధికమవుతున్నాయని, విద్యుత్ ఆదా చేయాలంటే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి అనువైన ప్రాంతంలో గొల్లపల్లి రిజర్వాయర్ లాంటి ప్రాంతాలలో విండ్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తే విద్యుత్తు ఆదా అవుతుందని, మిగిలిన నిధులను మున్సిపాలిటీలు అభివృద్ధి కోసం వాడుకోవచ్చునన్నారు. అలాగే రోడ్ల విస్తరణ చేయాలని, విస్తరించిన తర్వాత రోడ్లు, కాలువ నిర్మాణం చేస్తే పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మున్సిపాలిటీలోని ఖాళీ ప్రదేశాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు, షాపింగ్ మాల్ లు ఏర్పాటు చేయాలని, తద్వారా వచ్చే ఆదాయంతో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయన్నారు. మున్సిపాలిటీలకు వివిధ ప్రభుత్వ సంస్థలతో వచ్చే పన్నులు సకాలంలో చెల్లించాలని, స్టాంప్ డ్యూటీ వంటివి మున్సిపాలిటీ ఖాతాలో ఎప్పటికప్పుడు జమ చేయాలన్నారు. దీనికి తోడు మున్సిపాలిటీలో ఉన్న మురికివాడల్లో అభివృద్ధికి ఆర్థిక సంఘం ద్వారా ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి తోడు పట్టణ ప్రాంతాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణ కోసం ప్రత్యేక ట్రీట్ మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తే ఎంతో అనువుగా ఉంటుందని సమావేశంలో ఆర్థిక సంఘం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా హిందూపురం పట్టణానికి తాగునీటిని అందించేందుకు ఏర్పాటుచేసిన గొల్లపల్లి తాగునీటి పథకానికి సంబంధించి నిర్వహణ వ్యయం అధికమవుతుందని, దాన్ని అధిగమించేందుకు ఆర్థిక సంఘం ఆర్థిక సహకారాన్ని అందించాలని డిఈ రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు సూచనలు చేస్తూ సమస్యలను కమిషన్ దృష్టి తీసుకెళ్లారు.


## అనంతపురం టు బెంగళూరుకు రైలు

### - పచ్చ జెండా ఊపిన భారత రైల్వే శాఖ

### - నెరవేరిన "అనంత" ప్రజల చిరకాల వాంఛ

### - రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అంబికా

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




అనంతపురం నుంచి బెంగళూరుకు నేరుగా రైలు ఉంటే ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆశించిన అనంతపురం జిల్లా సామాన్య ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. అనంతపురం బెంగళూరు రైలుకు కేంద్ర రైల్వే శాఖ పచ్చ జెండా ఊపింది. అనేక సంవత్సరాల కోరికకు భారత రైల్వే శాఖ స్పందించింది. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి బెంగళూరుకు నడుస్తున్న మెము (మెము) రైలును అనంతపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే బోర్డు 2025 ఏప్రిల్ 15 న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సుస్థిర నిర్ణయం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషితో, పట్టుదల, నిబద్ధతతో సుసాధ్యమైంది. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని, పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేసి అనేకసార్లు దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే), దక్షిణ పశ్చిమ రైల్వే (సౌత్ వెస్ట్ రైల్వే) జనరల్ మేనేజర్లను కలిసి, పుట్టపర్తి-బెంగళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాల్సిన అవసరాన్ని ఎంపీ వివరించారు. ఈ విషయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్నను వ్యక్తిగతంగా కలుసుకొని, ఆయన్ను ఈ అంశంలో జోక్యం చేసుకుని పుట్టపర్తి - బెంగుళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాలని కోరారు. వారి సహకారంతో, రెండు రైల్వే జోన్లను ఒప్పించి, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అనంతపురం ప్రజలకు రైలు సౌకర్యాన్ని పూర్తిగా అందుబాటులోకి తేగలిగారు. ఈ పొడిగింపు వల్ల ఇకపై అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు సులభంగా ప్రయాణించవచ్చు. ఇది సామాన్య ప్రయాణికుల మాత్రమే కాకుండా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. ఇప్పటి వరకు ఉన్న స్టాపేజ్ తో పాటు సోమేశ్వర, విధురాస్వత్తం, కొత్త చెరువు, బసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయనపల్లి స్టేషన్లు లో కూడా ఈ రైలు స్టాపింగ్ సదుపాయం ఇస్తూ ఈ పొడిగింపు ప్రయాణ మార్గంలో కలపబడ్డాయి. ఈ రైలు పొడిగింపు అనంతపురం జిల్లాకు ఆర్థిక, సామాజిక ప్రగతికి ఊతమిచ్చే నిర్ణయం కావడమే కాకుండా, రవాణా అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, భారత ప్రభుత్వ రైల్వే శాఖకు, రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. అతి త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రి చేతుల మీదుగా ఈ సేవ త్వరలోనే అమలులోకి రానుందని తెలిపారు.

## వృద్ధుల ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి

### -వృద్ధాశ్రమాల్లో వృద్ధాప్య ఆరోగ్య అంచనా శిబిరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారుల బృందం సూచించింది. గురువారం పట్టణంలోని మేళాపురం రూపశ్రీ వృద్ధాశ్రమం, బాలాజీ నగర్ లోని వెంకటేశ్వర సీనియర్ సిటిజన్స్ హోమ్ లలో జిల్లా ప్రభుత్వాస్పత్రి, శ్రీనివాసనగర్ యూపీహెచ్ సి డిప్యూటెడ్ స్పెషలిస్ట్ వైద్యుల బృందం మల్టీస్పెషాలిటీ సమగ్ర వృద్ధాప్య ఆరోగ్య అంచనా శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా



శిబిరాన్ని జిల్లా వైద్యారోగ్యశాధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు పరిశీలించారు. వృద్ధాశ్రమాల్లోని మొత్తం 50 మందికి బీపీ, హెచ్.బి. ఆర్బీఎస్, ఈసీజీ స్క్రీనింగ్ తో పాటు నేత్రాలు, ఆర్థోపెడిక్, దంతాలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, సైకియాట్రీ, ఈఎన్టీ, ఫిజియోథెరఫీ విభాగాల్లో పరీక్షలు జరిపి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్ హెచ్ఓ మాట్లాడుతూ, వృద్ధాశ్రమాల్లో ఉన్న వృద్ధుల ఆరోగ్యాన్ని అంచనా వేసి వారికి సరైన వైద్యం. మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఐడీఏ మద్దతు తెలుపగా ఐడీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విజయ్ బాబు మాట్లాడుతూ, వరల్డ్ ఓరల్ హెల్త్ కేర్ లో భాగంగా స్క్రీనింగ్ చేసి అవసరమైన వారందరికీ ఉచిత దంతాల కోసం జిల్లా ప్రభుత్వాస్పత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనురాధ, నవీన్, నీరజ, మంజునాథ్. జీవన, ప్రశాంత్, గంగరత్న. సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా శాంతియుత భారీ ర్యాలీని విజయవంతం చేయండి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల స్థానిక జామియతుల్ అన్సర్ ముస్లిం మైనార్టీ సేవ కమిటీ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం శాంతియుత భారీ ర్యాలీ నిర్వహిస్తు న్నట్టు కమిటీ అధ్యక్షులు గౌస్ పీర్ (పండు) తెలి పారు. ఈ సందర్భంగా గురువారం మైనార్టీ నాయ కులు నూరుల్లాహ్, రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూరు రసూల్, మత పెద్దలు కలిసి జరగబోవు ర్యాలీ విషయాలను వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లులో కేవలం ముస్లిం సమాజానికి కించపరిచే విధంగా మా హక్కులను కాలరాసే విధంగా ఉంది అన్నారు. అందుకు వక్ఫు బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం ఉదయం 9 గంటల నుండి మక్కా మసీదు వైయస్సార్ సర్కిల్ నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకు భారీ ర్యాలీ చేసి తమ నిరసనను ఎమ్మార్వో కి తెలపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా మానవత దృక్పథంతో ప్రతి వారు,మేధావులు,కుల పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్ర దం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో మదీనా మసీద్ ముత్తవలి సత్తార్, మహమ్మదీయ మసీదు ముత్తవలి భాషా, ఫిర్దోస్ మసీదు బాబాఫక్రుద్దిన్, ఎలక్ట్రిషన్ ప్రెసిడెంట్ సుబహాన్, గఫూర్,చాంద్ బాషా,వలీ హాజిసాబ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 57 మంది లబ్ధిదారులకు గాను 45 లక్షల 62 వేల 691 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను గురువారం తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగాలబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించని రోగాలకు తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేదలైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు .ఈ సందర్భంగా లబ్ది పొందిన కుటుంబా లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనా థరెడ్డి,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## హజ్ కమిటీ మెంబర్ గా షేక్ మహబూబ్ బాషా



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ బాషా స్టేట్ నామిటేడ్ హజ్ కమిటీ మెంబర్ గా నియామకం అయినట్లు కూటమి ప్రభుత్వం గురువారంఉత్తర్వులు జారీ చేసింది. ఏపి హజ్ కమిటీ యాక్టు ప్రకారం 13 మంది హజ్ కమిటీ సభ్యులను నామినేట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరు 3 సంవత్సరాలు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి,28 సంవత్సరాలు టీడీపీ ప్రయాణంలో ఒక సామాన్య కార్యకర్త గా, పట్టణ ప్రధాన కార్యదర్శి గా,2014 నుండి 2019 వరకు 2 సార్లు పట్టణ అధ్యక్షుడిగా 2022 లో రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గా ఇప్పుడు 2025 లోస్టేట్ నామినేటెడ్ హజ్ కమిటీ మెంబెర్ గా నా నియామ కానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి మంత్రి నారా లోకేష్ కి పులివెందుల పట్టణ ఇంచార్జ్ బీటెక్ రవికి, తన తోటి మిత్రులకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు.పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవలు అందిస్తూ మళ్లీ 2029లో చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు తన వంతు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తా అన్నారు.

## సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రామ సుబ్బారెడ్డి



ప్రజా భూమి తొండూరు

సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తొండూరు మండలం సంతకొవ్వూరు గ్రామానికి చెందిన రామ సుబ్బారెడ్డి ని కూటమి ప్రభుత్వం నియమించింది.అలాగే రాష్ట్రము లో మరో 30మందిని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ లు గా నియమించింది.అందులో భాగంగా సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నాకు ఈ అవకాశం కల్పించినటువంటి పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )గారికి హృదయ పూర్వక ధన్యవాదములు. అలాగే నన్ను ఈ స్థాయికి తీసుకెళ్లినటువంటి సంతకొవ్వూరు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు స్ఫూర్తిదాయకం
### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లి

సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు అందరికీ ఆదర్శమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో సర్వేపల్లి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ భారత దేశానికి తొలి ఉపరాష్ట్రపతిగా తన అమూల్యమైన సేవలు అందించారని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచిన మహనీయులని కొనియాడారు. సర్వేపల్లి గొప్ప తాత్విక వేత్త మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి ఎంతో సేవలు అందించారని చెప్పారు. భారతీయులందరితో పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారు ఆయనను స్మరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జయ చంద్ర, చెన్న కృష్ణారెడ్డి, ఆదినారాయణ, వెంకటరమణ పాల్గొన్నారు.

## వాహనదారులకు రికార్డులు తప్పనిసరి- సీఐ. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులకు రికార్డులు తప్పనిసరి అని సీఐ. నరసింహులు అన్నారు. గురువారం ఆయన స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి, కడప రోడ్డు, తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు వాహనంలో ఉంచుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట పోలీస్ సిబ్బంది కిరణ్ కుమార్, అశోక్ రెడ్డి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండవ పీఆర్సీని నియమించాలి ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. సంగమేశ్వరరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పన్నెండవ పీఆర్సీ కమిషన్ ను నియమించాలని ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.సంగమేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సంగమేశ్వరరెడ్డి మాట్లాడుతూ, పదకొండవ పీఆర్సీ గడువు ముగిసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ, కమీషన్ ను నియమించకపోవడం సరికాదన్నారు.వెంటనే పన్నెండవ పీఆర్సీని నియ మించి, ఆరు నెలల లోపు రిపోర్ట్ తెప్పించు కోవాలని ఈలోగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లతో చర్చించి 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 11లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన 12వ పి.ఆర్.సిని 1.7 2023 నుండి అమలు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వములు నిర్లక్ష్య ధోరణితో ముందుకు వెళుతున్నాయన్నారు. నిత్యావసర ధరల పెరుగుదలకు అనుగుణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, పెండింగు లో ఉన్న కరువు భత్యాలను,పీఆర్సి బకాయిలను మంజూరు చేయాలని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పదవి విరమ ణలు పొందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 2004 కన్నా ముందు నోటిఫికేషన్ విడుదలై అనివార్య కారణాల వలన 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 117కు ప్రత్యామ్నా యంగా ఏర్పాటు చేయబోయే పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు, బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా మాత్రమే ఉండాలన్నారు.అన్ని ప్రాథమికో న్నత పాఠ శాలను యధాతథంగా కొనసాగించాలని, ఉన్నత పాఠ శాలలో నుండి ప్రాథమిక పాఠశాలలను వేరు చేయా లని, ఏప్రిల్,మేలో జరగబోయే బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్లు జి.శివారెడ్డి, యు.సుబ్రమణ్యం,రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, కస్తూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, రాజశేఖర్ ,శ్రీనివాసులు, వేంపల్లె రీజనల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,రీజనల్ కోకన్వీనర్ రమణ ,మండల బాధ్యులు పుల్లయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన టిడిపి కార్యకర్తలకు రాజంపేట లో అన్యాయం

### 2007 నుంచి ఇప్పటివరకు టిడిపి పార్టీ కోసం అహర్నిశలు పనిచేశా
### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు రాజంపేటలో అన్యాయం జరుగుతుందని 2007 నుండి ఇప్పటివరకు పార్టీ కోసం టిడిపి గెలుపు కోసం పనిచేసినమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు అన్నారు గురువారం నాడు ప్రెస్ నోట్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నికలు జరుపుతూ ఉంటే అటువంటి ఎన్నికల్లోనే అభ్యర్థి ఓటమికి నువ్వు పని చేయడం జగమెరిగిన సత్యం బాలసుబ్రమణ్యం ఓడించి కొందరి వద్ద మెప్పు పొందే ప్రయత్నం చేసింది జగన్మోహన్ రాజు కాదా రాజంపేట పరిశీలకులు నిన్ను వెంటనే మదనపల్లికి పంపించింది నిజం కాదా జగన్మోహన్ రాజు నీ రాజకీయ ప్రస్థానం మహా అంటే రెండు సంవత్సరాలు నువ్వు గ్రామస్థాయి అయితే కూడా కాదు జిల్లా అధ్యక్ష పదవి ఎవరిని అడిగి తెచ్చుకున్నావో ప్రతి ఒక్కరికి తెలుసు అని జగన్ సిద్ధం సభకు నీ స్కూల్ బస్సులు పంపలేదా? వైఎస్ ఆర్సిపి గవర్న మెంట్ లో నీకు నీ బంధువు మహేష్ రాజు గన్ లైసెన్సు ఎవరిని పట్టుకొని తెచ్చుకున్నావ్?నీ నీడలా నీతో ఉండే మహేష్ రాజు బిజెపిలో చేరడం వెనుక నీ డైరెక్షన్ లేదా నీకు టికెట్ రాలేదని మహేష్ రాజును బిజెపిలో చేర్పించావు ఇది గుర్తుందా నీకు ఆత్మ బంధువు రమేష్ రాజు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలక్షన్ లో ఓటు కూడా వేయలేదు అది కూడా నీ డైరెక్షన్లో కదా నీవు ఎలక్షన్లో 55 రోజులకు ఐదు గంటలు రాజపేట అభ్యర్థి గెలుపు కోసం పనిచేసేవా నిన్ను అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ అయినా దీపక్ రెడ్డి ఎందుకు మదనపల్లి కు తరిమేశారు తరిమేయ డానికి వెనుక నీకు ఉన్న బంధం బయటపడడం వల్లనే కదా కొందరి దగ్గర డబ్బులు పదవికి లాలూచీపడి రాజంపేట అభివృద్ధిని ఓడించ ేలేదా నీ వర్గం 75 మందిలో 60 మంది ఎక్కడైనా ఒక్క రోజైనా ప్రచారం చేశారా? చేసి ఉంటే ఒక ఫోటో చూపించగలవా చంద్రబాబు నాయుడు గారికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ఎన్నికలనే మోసం చేసి అదే పార్టీలో నాయకుల మధ్య గ్రూపు గొడవలు పెట్టి ఎమ్మెల్సీ మరియు మంత్రి కాళ్లు పట్టుకొని అభ్యర్థి మీద అభియోగాలు మోపి నా నిజాయితీ నా నిబద్ధత గురించి మాట్లాడేది నువ్వా మాట్లాడే అర్హత నీకు లేదు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకునేది నువ్వా నేనా యువగలం చిత్తూరు జిల్లాలో 30 రోజులు నేను పని చేసింది మీకు తెలియదా, పదవుల కోసం రాజంపేట సీట్ కోసం నా వద్దకు ఎన్నిసార్లు తిరిగావో మర్చి పోయావా జగన్మోహన్ రాజు పదవుల కోసం విందులు ఏర్పాటు చేయడం గిఫ్ట్ ఇవ్వడం నీకు తెలిసిందే కదా వచ్చిన అభియోగాలపై ఎక్కడ ప్రమాణం చేయమన్నా చేసేందుకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా కేవలం రెండు సంవత్సరాల క్రితం రాజకీయాలకు వచ్చిన నీకు నా గురించి ఏం తెలుసు నువ్వు మాట్లాడుతుంటే దయాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు.

## అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి:రూ. 42 కోట్ల పంట నష్టం

### నయా పైసా కూడా చెల్లించని పరిహారం
### తక్షణమే పరిహారం చెల్లించాలంటూ
### అవినాష్ రెడ్డి డిమాండ్

ప్రజాభూమి పులివెందుల(లింగాల)




ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలో రెండు రోజుల క్రితం వీచిన పెనుగాలులకు దెబ్బ తిన్న అరటి తోటలను గురువారం ఆయన రైతు లతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మూడు వారాల్లో సంభవించిన ఈదురు గాలులకు మొత్తం రూ 42 కోట్ల పంట నష్టం జరిగిందన్నారు. మార్చి నెలలో జరిగిన పంట నష్టానికి అదే నెలా కొరకు చెల్లిస్తామన్న పంట నష్టపరిహారం ఇంత వరకు నయా పైసా చెల్లించలేదని ఆయన ఆరోపిం చారు. మూడు వారాల క్రితం వీచిన ఈదురు గాలులు వడగండ్ల వానలకి 1420 ఎకరాల్లో అరటి పంట నాశనమైందన్నారు. ఈ నష్టం నుంచి రైతులు కోలుకోకముందే, తాజాగా మరోసారి సోమవారం వీచిన ఈదురుగాలులు మిగిలిన పంటను కూడా ధ్వంసం చేశాయి. ఈ మూడు వారాల్లో మండలంలో మొత్తం 2150 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించారని తెలిపారు. ఈ భారీ విపత్తు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఒక్కో ఎకరానికి అరటి సాగుకు రైతుకు 1.5లక్షల నుంచి 2 లక్షల రూపా యలు ఖర్చు వస్తుందన్నారు. మూడు వారాల్లో 42 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని. ఇంత భారీ నష్టాన్ని రైతులు భరించలేనిస్థితిలో వున్నార న్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడు తూ ప్రభుత్వం ఎకరాకు 14 వేల రూపాయలు హెక్టర్ కి 35,000 రూపాయల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించిందాన్నారు. కానీ, నష్టపోయిన పంటను క్లీన్ చేయడానికే ఎకరాకు 20వేల నుంచి 25వేల రూపాయలు ఖర్చవుతాయన్నారు. ఈ ఇన్పుట్ సబ్సిడీతో కనీసం క్లీనింగ్ ఖర్చు కూడా రాదన్నారు. మూడు వారాల క్రితం పంట నష్టపోయిన రైతులకు మార్చి 31 లోపు ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా సాయం చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంట బీమా కూడా రైతులకు అందని ద్రాక్షగా మారిందన్నారు..ఇప్పుడు నేలకొరిగిన అరటిపంట ఏదయితే వుందో అది 2024 ఖరీఫ్ కి సంబంధించినది 2024 ఖరీఫ్ కి సంబంధించిన భీమా లైవ్ గానే వుందని 2023 ఖరీఫ్ లో ఏదయితే గైడ్లైన్స్ ఉన్నాయో అవే గైడ్లైన్స్ 2024 భీమలో కూడా వున్నాయి అని చెప్పి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వాతావరణ ఆధారిత పంట బీమా (వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్) ఆధారంగా నష్టాన్ని అంచనా వేస్తోందని. కానీ దురదృష్ట వశాత్తూ లింగాల మండలంలో ఒక్క ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ కూడా సరిగ్గా పనిచేయ డం లేదన్నారు. ఈ లోపభూయిష్ట పరికరాల ఆధారంగా బీమా ఇస్తే, రైతులు పూర్తిగా నష్టపోతా రు ఆయన వివరించారు. హార్టికల్చర్ అధికారులు మార్చ్ 25 న కలెక్టర్ కు ఈ విషయాన్ని తెలియచే స్తూ లేఖ కూడా రాశారని ఆయన గుర్తు చేశారు. చెట్లు నేలకొరిగినప్పుడు గాలి వేగం ఎంత ఉందనే ది ప్రామాణికం కాదని పంట నష్టమైందనేది మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రెవెన్యూ, హార్టికల్చర్ అధికారులు ఫోటోలతో సహా "క్రాప్ లాస్ ఇన్ఫుమనేషన్" అప్లోడ్ చేసి నష్టానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపారన్నా రు. కాబట్టి, పనిచేయని వెదర్ స్టేషన్ డేటాను పక్కనపెట్టి, పంట నష్టాన్ని ఆధారంగా తీసుకుని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా కూడా అందించాలని అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. బీమా, సబ్సిడీ రెండూ కలిస్తేనే రైతులకు కనీసం 40శాతం నష్టం భర్తీ అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "కేవలం ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి సాకులు చెప్పడం కాదని ప్రభుత్వం ముందుకొచ్చి రైతులకు న్యాయం చేయాలి ఇన్పుట్ సబ్సిడీతో పాటు భీమా కూడా ఇవ్వాలి అని ఆయన రైతుల తరపున గట్టిగా డిమాండ్ వాదిం చారు. కార్యక్రమంలో రైతులతో పాటు పులివెందు ల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లింగాల వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అలవలపాటి శ్రీనివాసులు రెడ్డి, లింగాల మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్ రెడ్డి, మండలస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్న ప్రైవేటు కళాశాలలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకి దూరమవుతున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. గత జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికిన కూటమికి నూకలు చెల్లినట్లే

### మార్కాపురం వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ముస్లిం


ప్రజాభూమి .మార్కాపురం



మార్కాపురం సమాజానికి చేటు చేసేలా కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికిన టీడీపీ, జనసేన పార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సమాజంలో వస్తున్న వ్యతిరేకతే దీనికి నిదర్శనమన్నారు. ముస్లింలకు అన్యాయం చేసిన టీడీపీ, జనసేన పార్టీలకు ఇపుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ రోజు ముస్లింలకు అన్యాయం చేసిన వారు రేపు తమకు అన్యాయం చేసే ప్రమాదంఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు భావిస్తున్నాయని, ఈ అభిప్రాయం ఇపుడిపుడే ఈ%ఱ% వర్గాల్లో మొదలవుతోందన్నారు. ఇక ఏపీలో కూటమి సర్కార్ కు నూకలు చెల్లినట్లేనని చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోవు ప్రతి ఎన్నికల్లో కూటమి సర్కార్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమని, అది మరో పాతికేళ్ల వరకు సుస్థిరంగాకొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ముస్లింలకు వైసీపీ వ్యతిరేకమన్న దుష్ప్రచారం కొంతమంది చేసే ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కానీ వక్ఫ్ బిల్లు చట్ట సవరణకు వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన వైసీపీ నాయకత్వం ముస్లిం సమాజంపట్ల తమకున్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకొందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతోపాటు మెజార్టీ జనం అంతా వైసీపీ వైపే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మరోసారి వైసీపీకి అన్ని వర్గాలు పట్టంకడతాయని ఆయన స్పష్టంచేశారు.

## గజ్జ రమణగౌడ్ కుటుంబానికి సంతాపం తెలిపిన గౌడ సంఘం నాయకులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం గౌడ సంఘానికి పెద్దదిక్కు గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణగౌడ్ అకాలమరణానికి చింతిస్తూ మార్కాపురం గౌడ సంఘం వారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తెలియజేస్తూన్నాము, వారికుటుంబానికి మనోధర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తూ మార్కాపురం గౌడ భవన్ చైర్మన్ ఇల్లూరి రంగస్వామి గౌడ్ గౌడ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కంచర్లకోటయ్య ,బత్తినశ్రీనివాసరావు గౌడ్ కొమర వెంకటేశ్వర్లు గౌడ్ మాదాసు రంగనాయకులు గౌడ్ జూపల్లి హనుమయ్య గౌడ్ సాయన్న గౌడ్ నాగభూషణం గౌడ్ కంచర్ల నాగార్జున గౌడ్ కొమర వెంకట నరసింహారావు గౌడ్ అలాగాని కృష్ణయ్య గౌడ్ దొంత వెంకటేశ్వర్లు గౌడ్ కంచర్ల చెన్న కృష్ణ గౌడ్ తుళ్లూరు చెన్నయ్య గౌడ్ కంచర్ల కేశయ్య గౌడ్ బద్వేదుసంతాపం తెలియజేశారు

## బాలికల పాఠశాలలో ఐసిడిసి పౌష్టికాహారం పైఅవగాహన

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతో పాఠశాలలో ఐసిడిసిఐసిడి ఎస్శాఖఆధ్వర్యంలో పౌష్టికాహారం ఆరోగ్యంపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల బ్లడ్ పర్సంటేజ్, ఎత్తు-బరువు వంటి వివరాలు పరీక్షించారు. రక్తహీనత ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.మార్కాపురం అలాగే,పౌష్టికాహారం గురించి,వ్యక్తిగత.పరిశుభ్రతపైతీసుకోవాల్సిన జాగ్రత్తలు, నెలసరిలో పాటించవలసిన పరిశుభ్రతా చర్యలు, వాటి మంచి చెడులు, బ్యాక్ టచ్ గుర్తొచ్చి వంటి అంశాలపై సదస్సు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంట్లో అందుబాటులో ఉన్న పదార్థాలతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. దీని ద్వారా పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలని అధికారులు పేర్కొన్నారు.స్కూల్ ఉపాధ్యాయులు, ఐసిడిసి సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం బాలికల్లో ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావడంలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## చంద్రగిరి మండల వైయస్సార్ సిపి కార్యదర్శిగా సిద్దిక్ బాషా

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండల వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు కేంద్ర పార్టీకార్యాలయమునుండిఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందర్భంగా ఎస్. సిద్దిక్ బాషామాట్లాడుతూ తనుకుఈపదవిరావడానికి కృషిచేసిన,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డిమోహిత్ రెడ్డికిఆయన కృతజ్ఞతలు తెలిపారు.చంద్రగిరి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు,తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. సిద్దిక్ బాషాను కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు,పార్టీకిఅభినందనలు తెలిపారు.

## చంద్రగిరి మండల వైయస్ఆర్ సిపికమిటీ నియామకం:కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండల వైయస్ఆర్ సిపి మండలకమిటీని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకుమాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్వర్యములో మండల కమిటీ నియమించినట్లు మండల అధ్యక్షుడు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డితెలిపారు. వైయస్ఆర్ సిపి ఉపాధ్యక్షులుగాచంద్రశేఖర్ రెడ్డి,కే.సురేష్ యాదవ్,ఎన్. చంద్రశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులుగా బాలకృష్ణ, మురగయ్య, గోపాల్ యాదవ్,ఆర్.ఎస్. మస్తాన్, కార్యదర్శులుగా బి.కే. వినోద్, అహ్మద్ బాషా,మాతయ్య,మోహన్ నాయుడు,సిద్దిక్ భాష, టి.రాజా మునీంద్ర, ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగావి. గురువారెడ్డి,బద్వేల్ నాగరాజ్,ముని రాజా,నాగభూషణం రెడ్డి, ఆనందయ్య,కృష్ణమూర్తి నాయుడు, శివకోటి, బాలాజీ, యన్.రాజయ్యనుపార్టీఅధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు మండల పార్టీకమిటీని నిర్మించినట్లుకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## స్టేట్ హజ్ హౌస్ కమిటీ మెంబర్ గా నియామకమై న షేక్ మహబూబ్ బాషాను కలిసిన మైనార్టీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



స్టేట్ హజ్ కమిటీ నెంబర్ గా నియామకమైన షేక్. మహబూబ్ బాషా ను మైనార్టీ నాయకులు తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సమ్మద్, టి ఎన్ ఎల్ ఎఫ్ అక్రమ్, మహబూబ్ బాషా, హుస్సేన్, షరీఫ్ లు గురువారం ఆయన నివాసంలో కలిసి నమాజ్ టోపీ శిరస్సు మీద ఉంచి, దుశ్శాలవాతో , పులహారంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ బాషా ఇలాంటి పదవు లు మరెన్నో అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖలీద్, ఇర్ఫాన్, సాల్మాన్, ఫయాజ్, మస్తాన్, ఖాదర్, తదితర మైనార్టీనాయకులు పాల్గొన్నారు.

## ప్రజావసరాలు తెలుసుకుని.. సేవలందిస్తున్నాం : పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి


ప్రజాభూమి, అనంతపురము



ప్రజా అవసరాలను నిశితంగా పరిశీలించి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, రైతు పక్షపాత ప్రభుత్వమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా లెక్చరర్స్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రుద్రంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. రుద్రంపేటకు వచ్చిన సమయంలో ఇక్కడ లో ఓల్టేజి సమస్య కారణంగా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అందుకే ఇక్కడ నూతనంగా 30 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించమన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇప్పటికే 20 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశారన్నారు. రూ.2 కోట్లతో ఈ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఒక అనంతపురం జిల్లాకే 650 ట్రాన్స్ ఫార్మర్లు వచ్చాయని 500 కిలోమీటర్ల విద్యుత్ కేబుల్ ఇప్పటివరకు వేశారని అన్నారు. గత ఐదేళ్లలో కనీసం ఒక ట్రాన్స్ ఫార్మర్ కానీ లేక ఒక పోల్ మార్చిన సందర్భం కూడా లేదన్నారు. మరోవైపు రైతులు కూడా వ్యవసాయ పొలాల్లో ఇబ్బందులు పడకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అందజేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాస్వామి, ఈఈ షాకీర్, స్థానిక కార్పొరేటర్ లాలు, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతు లక్ష్మీనరసింహాలు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో సరస్వతీ విద్యా మందిరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ముంబైకి చెందిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షల్లో హిందూపురం పట్టణానికి చెందిన సరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు బంగారు పతకాలు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానాచార్యులు అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పరీక్షల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్యులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్ లో 7వ తరగతి విద్యార్థినులు దీక్షిత, ఖుష్బూ కుమారి, 8వ తరగతి విద్యార్థిని సాయి వర్షలు బంగారు పతకాలు సాధించారన్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో 6వ తరగతి సాయి వర్షిత ఎక్సెలెన్స్ మెడల్ అవార్డు పొందిందన్నారు. ఇంటర్నేషనల్ సోషియల్ స్టడీస్ ఒలంపియాడ్ లో 8వ తరగతి విద్యార్థిని ఏ. పవిత్రకు స్టేట్ లెవెల్ ఆరో ర్యాంకు సాధించి స్కాలర్ షిప్ గెలుచుకుదన్నారు. వీరితో పాటు 35 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు లభించాయన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేంద్ర, సోమశేఖర్, ప్రశాంతి, పూజా, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం తపాలా కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రూ. 10లక్షల ప్రమాద బీమా చెక్కును పంపిణీ చేశారు. అమరాపురం కు చెందిన మడివాలప్ప అనే వ్యక్తి ఏడాదికి రూ. 550 ప్రీమియం చెల్లించి తపాలా కార్యాలయంలో ప్రమాద బీమా పొందారు. అయితే ఇటీవల ఆయన ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మృతి చెందారు. దీంతో ప్రమాద బీమా నిబంధనల మేరకు మృతుడి నామినీ గా ఉంటున్న సాకమ్మకు రూ. 10 లక్షల బీమా మొత్తాన్ని అమరాపురం ఉప తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా తపాలా బీమా పథకాన్ని తీసుకోవడం ద్వారా పొందే ప్రయోజనాలను తపాలా శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇషాక్ బాషా, ఎంఈఓ రాఘవయ్య, మడకశిర ఐపిఓ జిలాన్ భాషా, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ మురళి, మూర్తి, ఎస్.పి.ఎం.డి. రాజశేఖర్ తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సామాజిక వర్గం ఎప్పటికీ సీఎం చంద్రబాబుని మర్చిపోదు

### దళిత జాతి మొత్తం ఆయనకు రుణపడి ఉంటుంది ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ ఆమోదంపై అర్బన్ టీడీపీ సెల్ నాయకుల హర్షం

ప్రజాభూమి, అనంతపురము



ఎస్సీ సామాజిక వర్గం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎప్పటికీ రుణపడి ఉంటుందని అనంతపురం అర్బన్ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఆర్డీనెన్స్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో వారు అర్బన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముందుగా క్యాబినెట్ లో ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్ లు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో నేనన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి నిరూపించారన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూపు-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలపడం హర్షనీయమన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమలల్లోకి వస్తుందని అలాగే త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా చూస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపడంలో సీఎం చంద్రబాబు ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. 30ఏళ్ల క్రితం మందకృష్ణ మాదిగ మొదలు పెట్టిన ఈ పోరాటానికి 2001లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాణం పోశారన్నారు. అప్పట్లోనే వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఇది ఆగిపోయిందని ఇప్పుడు తాజాగా 2025లో మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు ఆధ్వర్యంలోనే అమలవడం సంతోషంగా ఉందన్నారు. జనాభా వెనుకబాటుతనం ఆధారంగా ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను ఉపకులాల వారీగా వర్తింపజేయాని సిఫారసు ఉందని రోస్టర్ లో 200 పాయింట్ల విధానం ప్రకారం మొదటి 100 పోస్టుల్లో రెల్లి ఉపకులాలకు 1, మాదిగ ఉపకులాలకు 6, మాల ఉపకులాలకు 8 చొప్పున పోస్టులు వస్తాయన్నారు. రెండో 100 పోస్టుల్లో రెల్లి ఉపకులాలకు 1, మాదిగ ఉపకులాలకు 7, మాల ఉపకులాలకు 7 చొప్పున పోస్టులు వస్తాయన్నారు. దీనివల్ల రోస్టర్ లో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మా ఎస్సీ సామాజిక వర్గం పై చూపిన చొరవను ఎప్పటికీ మరువలేమన్నారు. ఎప్పటికీ మేమంతా ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ, తెలుగుయువత జిల్లా కార్యదర్శి ఋషివర్ధన్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కదిరప్ప, హరికృష్ణ, మోహన్ పాల్గొన్నారు.

## "రేషన్ బియ్యం" ఫిర్యాదులపై ఎమ్మెల్యే సీరియస్

### - క్యాంప్ కార్యాలయంలో డిఎం రమేష్ రెడ్డితో సమావేశం

### ఎక్కడైనా అక్రమాలు జరిగినట్టు తేలితే ఉపేక్షించేది లేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము

రేషన్ బియ్యం విషయంలో వస్తున్న ఫిర్యాదుల మీద అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. గురువారం పౌరసరఫరాల శాఖ డిఎం రమేష్ రెడ్డితో ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రేషన్ దుకాణాల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో చాలా చోట్ల రేషన్ బియ్యం విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇటీవల నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కూడా దీనిపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. డీలర్లు క్రమం తప్పకుండా రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారా అనే అంశం మీద మీరు తనిఖీలు చేస్తున్నారా లేదా అన్నది ప్రశ్నించారు. చాలా చోట్ల బియ్యం తూకాల్లో తక్కువగా సరఫరా చేస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయన్నారు. మరికొన్ని చోట్ల ఎప్పుడు రేషన్ బియ్యం అందిస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వాటిని క్షేత్రస్థాయిలో మీరు పరిశీలించాలని ఆదేశించారు. పేదలు తినే బియ్యాన్ని కూడా తక్కువ ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రధానంగా డీలర్లకు బఫర్ సమస్య వల్ల ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారికి బఫర్ సమస్య లేకుండా చేయాలని సూచించారు. మరోవైపు రేషన్ బియ్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పారు. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్టు తెలిస్తే.. ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని ఎవర్ని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677